ANDHRA JYOTI, Vijayawada. Regd. No H. 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 234 | విజయవాడ, ఫిబ్రవరి 25, 1968 ఆదివారం | 8 పేజీలు 15 పైసలు

121044

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

100% టెరికాట్ సూటింగులకు, షర్టింగులకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ

రాష్ట్రాలకు ఆర్థిక సహాయంలో కేంద్రం విచక్షణ వైఖరి

అసెంబ్లీలో బడ్జెట్టుపై చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి నిశితవిమర్శ

ఆంధ్రప్రదేశ్ ఆర్థికపరిస్థితి త్వరలోనే బాగుపడగలదన్న ఆశాభావ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 24 —

రాష్ట్రాలకు ఆర్థిక సహాయం చేయడంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విచక్షణా విధానానికీ, ముడుపులపై పన్నులు విధించడం, అసలు మొత్తం తిరిగి పొందడంలో ఆదరిస్తున్న పద్ధతులనూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు సశితంగా విమర్శించారు.

మరొకటి, రెండు ప్రణాళికలలో నైనా రాష్ట్రం లోని ఈ ప్రాంతీయ ఆర్థిక అసమానతలను తొలగించడానికి ప్రయత్నం జరగక పోతే ఆంధ్ర ప్రజలు నిరాశ పడవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

రాష్ట్ర శాసనసభలో అయిదు రోజుల పాటు బడ్జెట్టుపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ శ్రమకాలంలో ఎలిమెంట్స్ ఇచ్చే విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పరిమితులకు, పర్చేజింగ్ పవర్ తక్కువ ఇచ్చే పేటెంటుల ప్రాబల్యం కారణాలు ఆర్థిక సహాయం చేయకపోవడం కేంద్రానికి హేతు లేదని ఆయన అన్న

1968 ఫిబ్రవరి 25 ఆదివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సరం
మాఘ బహుళ ద్వాదశి
ద్వాదశి: మ॥ 2.13 ఉత్తరాషాఢ: రా॥ 8.30
వర్జ్యం: రా॥ 12.26 నుంచి 2.01 వరకు

1968 ఫిబ్రవరి 26 సోమవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సరం
మాఘ బహుళ అమావాస్య
తదియ: మ॥ 1.06 శ్రవణం: రా॥ 8.49
వర్జ్యం: రా॥ 12.10 నుంచి 1.49 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

కచ్ తీర్పుపై రగడ

కచ్ వివాదంపై అంతర్జాతీయ న్యాయస్థానం మిచ్చిన తీర్పు రాజకీయమైనదే కావచ్చు. కాని, దానిపై దేశంలో కొన్ని ప్రతిపక్షాలు చేస్తున్న రగడ కూడా రాజకీయమైనదిగానే కనిపిస్తున్నది.

రాన్ ఆఫ్ కచ్‌లో సుమారు 300 చదరపు మైళ్ళకు పైగా భూభాగాన్ని ట్రిబ్యునల్ పాకిస్తాన్‌కు ధారాదత్తం చేసింది. అసలు ఏ హక్కు లేనిచోట దానికి కాలు మోపడానికి అవకాశం కలగడమే కాదు, కీలకమైన కొన్ని ప్రాంతాలు లభించాయి. సరిహద్దు రక్షణ దృష్ట్యా అవి మనకు ముఖ్యమైనవి. దురాక్రమణోద్దేశాల దృష్ట్యా పాకిస్తాన్‌కు అవి కీలకమైనవి. వాటిని పాకిస్తాన్‌కు అప్పగించా లనడంలో న్యాయస్థానం పూర్తిగా విస్పష్టీకరంగా వ్యవహరించిందని చెప్పలేము.

ఆ కీలకప్రాంతాలపై తన అధికారం చెల్లుబడి అవుతున్నటు ఇండియా కంటె పాకిస్తాన్ ఎక్కువ సాక్ష్యధారాలను దూపగలిగినందున వాటిని పాకిస్తాన్‌కు ఇస్తున్నట్టు ట్రిబ్యునల్ పేర్కొన్నది. న్యాయస్థానమని పేరు పెట్టుకున్నదేదైనా ఇట్టి అంశాలను పరిగణనలోనికి తీసుకోవచ్చునా? దురాక్రమణకు లోనైన ప్రతి ప్రాంతంలోను దురాక్రమణ చేసిన దేశం అధికారం చెల్లుబడి అవుతూనే వుంటుంది. అయినప్పుడు అట్టి ప్రాంతాలను దురాక్రమణచేసిన దేశానికి అప్పగించవలసిందేనా?

ఉభయ దేశాల మధ్య శాంతిని పరిరక్షించే ఉద్దేశం కూడా తమ తీర్పుకు కారణమైనటు న్యాయస్థానం ఒకచోట పేర్కొన్నది. ఇది కూడా రాజకీయమైన అభిప్రాయం క్రిందికి వస్తుందిగాని, పూర్తిగా న్యాయసూత్రబద్ధమైనది కానేరదు. కాగా, రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ కచ్ ట్రిబ్యునల్ తీర్పు రాజకీయమైనది కాదని మొన్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఏ విధంగా అన్నారో తెలియదు.

అయితే, ఆ తీర్పు మనకు కష్టం కలిగించడం ఒక విషయం; దాన్ని ఆమోదించరాదని పట్టుపట్టడం వేరే విషయం. న్యాయస్థానానికి కేసును నివేదించడానికి ఒప్పుకున్నప్పుడే మనం కచ్ విషయంలో ఒక వివాదం వున్నదని అంగీకరించినటు అయింది. వివాదమే లేదని మనం భావించినపక్షంలో న్యాయస్థానానికి నివేదించడానికి అంగీకరించవలసింది కాదు.

మరొక విషయం: న్యాయస్థానానికి నివేదించిన తర్వాత పూర్తిగా మన వాదమే నెగ్గుతుందని ఆశించడం కూడా వృథా. మన వాదం నెగ్గితేనే తీర్పును ఆమోదిస్తామని, నెగ్గకపోతే తిరస్కరిస్తామని అనడం సమంజసం కాదు. కష్టమో, నష్టమో తీర్పుకు కిటుబడి వుండగలమని మాట ఇచ్చాము. ఆ మాటను నిలబెట్టుకోవడం తప్ప గత్యంతరం లేదు.

కొన్ని ప్రతిపక్షాలు వాదిస్తున్నట్టు ట్రిబ్యునల్ తీర్పును ఇండియా తిరస్కరిస్తే అంతర్జాతీయం లో మన ప్రతిష్ఠ దెబ్బతినకతప్పదు. ఇప్పటికే కాశ్మీర్ ప్లెబిసైట్ సమస్య విషయమై పాకిస్తాన్ విపరీతమైన దుష్ప్రచారాన్ని సాగిస్తున్నది. ఈ ప్రచారాన్ని పోషించే దేశాలు విశ్వసిస్తున్నాయి కూడా. ఈ పరిస్థితిలో మరొక వివాదంపై ఇండియాను గురించి దుష్ప్రచారం చేయడానికి పాకిస్తానీలు మనం ఎంతమాత్రం అవకాశ మివ్వరాదు.

కచ్ ట్రిబ్యునల్ తీర్పును ఆమోదించడం, మానడం అధికరణపక్షం ప్రతిష్ఠకు సంబంధించిన వ్యవహారం కాదు. ఇది పార్లమెంటు ప్రయోజనాలకు అతీతమైనది. మొత్తం దేశం ప్రతిష్ఠకు, దాని అంతర్జాతీయ ప్రతిపత్తికి సంబంధించిన విషయం. అధికారపక్షాన్ని ఇరుకున పెట్టడానికి, దానిపై ప్రచార విజయాన్ని సాధించడానికి ప్రతిపక్షాలు దీన్ని వినియోగించుకోరాదు. తీర్పును ఆమోదించడంవల్ల మనకు పోయేది కొద్ది చదరపు మైళ్ల భూభాగం. తిరస్కరిస్తే, పోయేది అంతకంటె ఎంతో విలువైన దేశ గౌరవం. అందువల్ల, దీన్ని రాజకీయ వివాదంగా మార్చడం మంచిదికాదు.

ఆర్థిక సమీక్ష

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ మొన్న పార్లమెంటుకు సమర్పించిన ఆర్థిక సమీక్ష విరుత్సాహకరంగా లేదు. ఆ మేరకు అది ఉత్సాహకరంగా వున్నదే చెప్పుకోవచ్చు.

ఇటీవల వరసగా రెండు మూడేళ్ళు దేశ ఆర్థిక వ్యవస్థ తలక్రిందులై పోయింది. అయోమయంలో పడిపోయింది. ఈ నిరాశాజనక పరిస్థితి నుంచి దేశం ఇప్పుడిప్పుడే బయటపడుతున్నది.

మన ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైన, కీలకమైన భాగం వ్యవసాయం; ఆహార ధాన్యాలతో సహా అన్ని రకాల వ్యవసాయోత్పత్తులపై మన ఆర్థిక ఆరోగ్యం ఆధారపడి వుంది.

ఇది కిడచిన రెండేళ్ళ (1965-66, 1966-67) అనావృష్టి, దుర్భిక్షం ఫలితంగా దెబ్బతిన్నది. కొట్ల కొలది ధనం వెచ్చించి ధాన్యాలను దిగుమతి చేసుకోవలసిరావడమే కాక, అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పరిశ్రమలను మాంద్యం ఆవహించింది. జాతీయాభివృద్ధి కుంటుపడింది.

మన దేశంలో ధరలు పెరగడం ఇటీవలే ప్రారంభమైందని కాదు. ప్రణాళికల అమలుకు మనం ద్రవ్యోల్బణ పద్ధతులను అవలంబించినప్పటినుంచి ధరలు పెరుగుతూనే వున్నాయి. 1952-53 సంవత్సరంలో అన్ని వస్తువుల ధరల సూచిక 100 వున్నదనుకుంటే 1965-66 నాటికి అది 165 అయింది. అయితే అనావృష్టి, ఆర్థిక మాంద్యాల కారణంగా ఒక్క సంవత్సరంలోనే—1966-67లో—అది 191కి పెరిగింది.

అయితే, ఇప్పుడు ఈ నిరాశా వాతావరణం నుంచి మనం బయటపడుతున్నట్టుగా శ్రీ మురార్జీదేశాయి ఆశాభావాన్ని వెల్లడిస్తున్నారు. వ్యవసాయోత్పత్తుల పరిస్థితి ఇప్పుడు మెరుగైంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి పూర్వం ఎన్నడులేని గరిష్ఠ స్థాయిని చేరుకున్నది. క్రమంగా వ్యవసాయ వస్తు ధరలు కూడా తగ్గుముఖం పటాయి. పరిశ్రమలలో ఏర్పడిన మాంద్యం తొలగిపోనున్న సూచనలు గోచరిస్తున్నాయి. దీనితో ఎగుమతుల పరిస్థితి కూడా మెరుగుపడగలదని అంచనా వేస్తున్నారు. జాతీయ దాయం 1967-68లో నూటికి 11 వంతులు పెరిగిందని కూడా శ్రీ మురార్జీ లెక్కవేస్తున్నారు.

హ్రస్వకాలిక దృష్టితో చూస్తే ఇది ఆశాజనకమైన పరిస్థితే. వ్యవసాయరంగం వర్తమాన సంవత్సరంలో పలెనె ఆశించిన ఫలితాలను ఇవ్వడం కొనసాగితే, పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి పెరిగితే, రానున్న సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థ ఇటీవలి అనారోగ్యం నుంచి కోలుకోగలదు.

ఈ సందర్భంలో ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన దొకటి వున్నది. లోకసభకు చెందిన అంచనాల సంఘం తన 30వ నివేదికను సమర్పిస్తూ, చతుర్థ ప్రణాళిక పరిమాణం మితిమీరినదిగా వుండరాదని ఒక హెచ్చరిక చేసింది.

ప్రణాళికలవల్ల అసలు మేలే జరగలేదని వాదించేవారితో ఏకీభవించడం సాధ్యం కాదు. ప్రణాళికా బద్ధమైన కృషి మన ఆర్థిక ప్రగతికి దోహదం చేసిన మాట నిజమే. మూడు ప్రణాళికల ఫలితంగా జాతీయాదాయం నూటికి 76 వంతులు పెరిగింది. తలసరి ఆదాయం నూటికి 27 వంతులు పెరిగింది. వ్యవసాయంలో, పరిశ్రమలలో ఉత్పత్తి పెరిగింది

అయితే, ఈ పెరుగుదల సత్ఫలితాలు ప్రజల చేతికి దక్కలేదు. దీనికి జనాభా పెరుగుదల, రక్షణ వ్యయం హెచ్చింపు, అనావృష్టి మొదలైన పెక్కు కారణాలున్నమాట నిజమే. కాని, అన్నిటికంటె ప్రధానమైనది మన ప్రభుత్వాలు—కేంద్రంలోను, రాష్ట్రాలలోను కూడా—అనుసరిస్తూ వచ్చిన ద్రవ్యోల్బణ విధానం. ఈ విధానానికి రానున్న సంవత్సరాలలో, ముఖ్యంగా చతుర్థ ప్రణాళికా కాలంలోనైనా స్వస్తిచెప్పకపోతే మూడవ ప్రణాళిక చివరి సంవత్సరాలలో కంటె విషమ పరిస్థితిని మన ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొనవలసి వస్తుంది. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఇకపై మన బడ్జెట్ విధానాలను ఇప్పటినుంచి సవరించుకోవాలి. ప్రభుత్వ వ్యయాన్ని అదుపుచేసుకోవాలి.

అధికార భాషా వివాదం పుట్టుపూర్వోత్తరాలు

(నిన్నటి తరువాత)

శ్రీ

వేమూరి

ఆంజనేయశర్మ

ఆ తరువాత భాషా ప్రయుక్త రాష్ట్రనిర్మాణం జరిగింది. జన సామాన్యంలో కొత్త చైతన్యం నిర్మించింది. తమ తమ భాషలవల్ల జనసామాన్యంలో అభిమానం పెరిగింది. దానికి ఫలితంగా ప్రాంతీయ భాషల వికాసానికి కృషి ప్రారంభమైనది. భాషా ప్రయుక్త రాష్ట్రనిర్మాణం వద్దనరాదని వాదించిన వారు కూడా అరోజులలో లేకపోలేదు. అట్టివారే ఈనాడు ప్రాంతీయ భాషల వికాసాన్ని కూడా వ్యతిరేకిస్తున్నారు. బోధన భాషలుగా ప్రాంతీయ భాషలు రూపొందడం వారికి ఇష్టం లేదు. అయితే, వారి మాట పాగాలేదు, ఆంధ్రులు ఇతర ప్రాంతాల వారికి మార్గదర్శకులైనారు. భాషా రాష్ట్రాలు ఏర్పడ్డ, మాతృ భాషాభిమానం ఎక్కడ చూచినా ఈ వాడు వెల్లడిస్తున్నదే అయినా, రాజ భాషగా హిందీని ఇహా సంఖ్యాకులు సమర్థిస్తూనే వున్నారు. హిందీని రాజభాషగా రాజ్యాంగ పద్ధతిలో పొందుపరచడం జరిగింది. ప్రజ లందరు అందుకు అంగీకరించారు.

ప్రస్తుతం మన ముందు మూడు భాషలున్నవి. ఒకటి మాతృభాష, రెండవది హిందీ, మూడవది ఇంగ్లీషు. ఈ మూడు భాషలకు సంబంధించి మన దేశంలో రెండు రకాల అభిప్రాయాలున్నవి. భారతీయ భాషలు రాజ్య వ్యవహారాలలో కు బోధనా భాషగాను, ఆదికారిక భాషగాను వుండవలసిన అదే దేశ క్షేమానికి మంచిదని అభిప్రాయపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి ఈ విషయంలో మారి విధంగా వున్నది. విభిన్న రాష్ట్రాలవారి ప్రభుత్వ వైఖరి మారిపోతున్నది. అటు ఇంగ్లీషు భాషను వదలరు. ఇటు ప్రాంతీయ భాషలను, హిందీని ప్రోత్సహిస్తూనే వుంటారు. సమాయం దేనికీ చెయ్యరు. ఒక పిల్లవాడిని పరీక్షాన్ని ధైర్యంగా అది అవలంబించలేకపోతున్నది.

హిందీ భాష స్థితి మరీ విచిత్రంగా వున్నది దానికి రాజభాషగా వున్నదా? ఉన్నది. లేదా? లేదు. హిందీ వ్యాప్తికి దక్షిణ ఇతర భాషల కంటె ఎక్కువగా కృషిచేయబడుతున్న మాట వాస్తవమే. కాని, ఫలితం శూన్యంగా కనబడుతున్నది. చేసిన అప్పులు జరిగిన ఖర్చు మాత్రం పెరుగుతూ వుండడం, ఇక హిందీ వాదులలో అహంకారం మిండు. అవగాహన శూన్యంగా కనబడుతున్నది. అంతా అయోమయంగా వున్నది. హిందీ పాఠ్య విద్యాలయాలు ఇంగ్లీషు ప్రాముఖ్యాన్ని బాగా తగ్గించి వేశాయి. హిందీ పాఠ్యవిద్యాలయాలలో నుంచి బయటపడిన పట్టభద్రులు ఇంగ్లీషులో రెండు వాక్యాలు సరిగా వ్రాయలేని స్థితిలో వున్నారు. వారికి హిందీ తప్ప ఇంకొక భాషరాదు. విద్యార్థులైన ఇలాంటి పట్టభద్రుల సంఖ్య హిందీ ప్రాంతాలలో బాగా పెరిగిపోతున్నది. వీరికందరికీ ఉద్యోగాలు కావాలి, అది వారి సమస్య.

నాన్-హిందీ ప్రాంతాలలో మాతృభాష, హిందీ, ఇంగ్లీషు మూడింటిని నేర్చుతున్నారు. ఏ భాష, ఎన్నాళ్ళు, ఎంతవరకు ఉపయోగపడుతుందో ఒక నిర్దిష్టమైన రూపంలేదు. ఎదో ఉపాధ్యాయులు నేర్పుతున్నారు. విద్యార్థులు నేర్చుకొంటున్నారు. ఏమైనా, త్రిభాషా ప్రాతిపదికపై విద్యాబోధన జరుగుతున్నది. కనుక ముందు ముందు విద్యార్థులకు హిందీ సమస్య ఒక సమస్యగా వుండబోదు. మరి ఈ నాటి సమస్య ఎటువంటిది అని ప్రశ్న. ప్రస్తుతం ఇంగ్లీషును ఆధారంగా చేసుకొని బాగా మంది ఉద్యోగాలలో వున్నారు. వారి సందరికి ఒక సంవత్సరంలోపల హిందీ నేర్చుకోండి. లేకపోతే మీ ఉద్యోగాలు వూడిపోగలవు అంటే వెంటనే వారంతా హిందీకి వ్యతిరేకులు కావడం సహజమే.

ఇతర దేశంలో హిందీవాదులకు కష్టాలు అర్థం కావడంలేదు. వారు హిందీ కొరకై తొందర పడుతున్నారు. నాన్-హిందీ ప్రాంతీయులు హిందీ నేర్చుకొనడానికి పరిశ్రమ చేయవలసివుంటుందని, డబ్బును, సమయాన్ని, శక్తిని అధ్వు పెట్టవలసి వుంటుందని అర్థం చేసుకోవడంలేదు. రెండవ భాష నేర్చుకొంటే వారికి లాభం తెలుస్తుందని దక్షిణ దేశంలో ఒక భావం వ్యాపించింది. త్రిభాషా సూత్రం రూపొందడానికి ఈ భావం కూడా చాలా వరకు దోహదం చేసింది. 1961 లో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో త్రిభాషా సూత్రం అంగీకరింపబడింది. ఉత్తర ప్రదేశ్‌లో అంతరాయంగా కొంతవరకు ప్రాంతీయులు ఈ సూత్రాన్ని హృదయపూర్వకంగా అమలుచేయలేదు. ఈ కారణం లన్నింటివల్ల నాన్-హిందీ ప్రాంతాలవారు కొంతకాలం హిందీతోపాటు ఇంగ్లీషు కూడా సహభాషగా వుండడం అవసరమని అభిప్రాయపడ్డారు. ఎందరో జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రిగారు అందుకు అంగీకరించారు. ఆ అంగీకారానికి పార్లమెంటు ఆమోద ముద్ర కావాలని హిందీ ప్రాంతాల వారు కోరారు.

సవరణ చట్టం

క్రిందటి లోకసభ సమావేశంలో ప్రవేశపెట్టబడిన రాజభాషా సవరణబిల్లు అందుకు ఉద్దేశించబడింది. దాని ప్రధానాంశం ఇంగ్లీషును సహభాషా స్థితిని ఎదాశక్తిచేయడమే. అందుకు నాలుగు సంవత్సరాల శిక్షణం సరిపోయేది. అలాకాక, కేంద్ర ప్రభుత్వం ఒక పెద్ద సవరణబిల్లును, దానితోపాటు ఒక పెద్ద తీర్మానాన్ని రెండింటిని లోకసభ, రాజ్యసభలో ప్రవేశపెట్టింది. ఓటులో నాన్-హిందీ ప్రాంతాలలో ఏ ఒక్క ప్రాంతం కోరినా ఇంగ్లీషు వుండుండాలని నాన్ హిందీ ప్రాంతాలకు విడిపోవడానికి అధికారం ఇవ్వబడింది. సహజంగా అందులో అది కారాన్ని వ్యతిరేకించవలసివున్నా ఆ సవరణను వదలి కాంగ్రెసులోని కొంతమంది హిందీవాదులైన లోకసభసభ్యులు బిల్లును యథాతథంగా అంగీకరించి బిల్లులో కూడా ప్రవేశపెట్టబడిన తీర్మానంలో ఇంకొక సవరణను ప్రవేశపెట్టారు అనవలసింగా దాన్ని అంతకీరించివేశారు. అంగీకారంలేని ఈ సవరణ ప్రకారం కేంద్ర ప్రభుత్వపు ఉద్యోగాలలో ప్రవేశించడానికి ఇంగ్లీషుకాని, హిందీ కాని రెండింటిలో ఏదైనప్పటికీ దాటవని నిర్ణయించారు.

దక్షిణ దేశంలో ఇంతకాలంగా హిందీ ప్రచారం జాతీయోద్యమంలో ముఖ్యమైన అంగమని, జాతీయ సమైక్య నిర్మాణానికి హిందీ ప్రచారం అవసరమని, కొంతకాలం క్రితం తరువాత ఇంగ్లీషు ప్రాముఖ్యం లగ్గి ప్రాంతీయ భాషల ప్రాముఖ్యం హెచ్చుగుందని, హిందీ అంతరాష్ట్రీయ వ్యవహార భాషగా కాల్క్రమేణ స్థిరపడుతుందని ప్రచారం జరిగింది. హిందీవాదులు ప్రవేశపెట్టిన ఈ సవరణ వల్ల రాజభాష అదుర్గం సవరమై ఉద్యోగాల పంపకం ముఖ్యమైపోయింది. మన లక్ష్యం ఉద్యోగాల పంపిణీయేనా అని, ఆ ఉద్యోగాలు ఇంగ్లీషు ద్వారా లభిస్తూ వుంటే నాన్ హిందీ ప్రాంతాలవారు హిందీ నేర్చుకొనవలసిన అవసరమేమిటి? హిందీ నేర్చుకుని హిందీ వారితో పోటీ చేయవలసిన అవసరం వుంటుంది. కనుక ఈ సవరణ దక్షిణ దేశంలో హిందీ వ్యాప్తికి కూడా బాగా అడ్డంకొస్తుంది. ఈ సవరణ ఇదే విధంగా వుంటే నాన్-హిందీ ప్రాంతాలవారు హిందీ నేర్చుకొనవలసిన అవసరం వుండదు.

ఈ సందర్భంలో ఒక విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. దేశం ముందు ఒక ఆదర్శమంటూ వుండకపోతే, ఉద్యోగాల సంపాదన మాత్రమే ముఖ్యలక్ష్యమైపోతే నాన్ హిందీ ప్రాంతీయులపైన ఈ రెండు భాషల భారమెందుకు? నాన్ హిందీ ప్రాంతాలవారు తమతమ మాతృభాషతో పాటు హిందీనిగాని, ఇంగ్లీషుగాని నేర్చుకోవాలి. హిందీవారికి ఆ భారం లేదు. అది ఇనాటి సమస్య. ఆ భారాన్ని తగ్గించడం అవసరం. నాన్ హిందీ ప్రాంతాలవారి మీద భారం తగ్గించడమా? లేక అంత భారం ఇంకొక విధంగా హిందీ ప్రాంతాల వారిమీద వేయడమా? వేస్తే ఏవిధంగా వేయడం? ఈ సమయాలో ఆలోచనలో వున్న పార్లమెంటులో హిందీ ప్రాంతాల వారు బలంగా ప్రవేశపెట్టిన సవరణ మూలంగా ఈ స్థితి ఏర్పడింది. అందువల్లనే, అంగీకారం మైనారిటీలో హిందీ వ్యతిరేకత పెరిగింది.

ఉత్తరదేశంలో ఇంగ్లీషుకు వ్యతిరేకంగా, దక్షిణ దేశంలో హిందీకి వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపిస్తున్నవి ఒకే పార్టీవారు ఇక్కడి ఒక మాట, అక్కడి ఒక మాట, మాట్లాడి అశాంతిని లేవగొడుతున్నారు. ఆంధ్ర, మైసూరు ప్రాంతాలలో హిందీ వ్యతిరేకోద్యమం వ్యాప్తి చెందడానికి ఇది కూడా కారణం.

హిందీవాదులు తొందరపడి చేసిన సవరణ మార్చు కాగలదని - మార్చుకోక తప్పదని - ఆ పని ఎంత తొందరగా జరిగితే అంత దేశానికి మంచిదని పిల్లవాడికన్నా పెద్దవారు అర్థంచేసుకుంటున్నారు. ఆందోళనలు శాంతంగా పరిష్కారాలను గమనించి వ్యవహరించాలి. దూర దృష్టితో నిర్ణయం తీసుకోవాలి.

పరిషత్తుల, సమితుల సమావేశాలకు రెజిస్టర్డ్ హాజరు

పంచాయతీరాజ్ సంబంధనలను సవరించాలని అసెంబ్లీలో అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 24—

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల సమావేశాలకు వరుసగా మూడింటికి హాజరుకానిపక్షంలో శాసనసభ్యుల సభ్యత్వం రద్దు కాగల సంబంధనలను సడలిస్తూ పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించాలని రాష్ట్ర అసెంబ్లీలో పలువురు సభ్యులు కోరారు.

అసెంబ్లీ సమావేశం జరుగుతున్నప్పుడే సమితుల, పరిషత్తుల సమావేశాలు జరుగుతున్నందువల్ల ఈ సవరణ అవసరమని సభ్యులు వాదించారు.

అసెంబ్లీ సమావేశం జరుగుతున్నప్పుడు సాధ్యమైనంతవరకు సమితుల సమావేశం ఏర్పాటు చేయవలదని ప్రభుత్వం ఈమధ్య ఆదేశాలు పంపినట్టు పంచాయతీరాజ్ మంత్రి శ్రీ శేష రామస్వామి చెప్పారు. ఈ విషయంలో చట్టాన్ని సవరించే అవకాశం లేదని అయన పేర్కొన్నారు.

అసెంబ్లీ సమావేశంలో వుండగా సమితుల సమావేశాలు ఏర్పాటుచేస్తే సభ్యులు ఆందోళన పెడుతున్నారు. సమితి సభ్యులుగా తమ బాధ్యతలను నిర్వర్తించకుండా చేయడానికి ఇది జరుగుతున్నట్టు తాము భావిస్తున్నామని వారు పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ అభివృద్ధికి సంబంధించిన లక్ష్యాలను నిర్వర్తించడంలో సమితులు కనబరచిన దృష్ట్యా సమితులకు కేటాయించిన పద్ధతులను కొనసాగిస్తూ వుండాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. గోవర్ధనరెడ్డి సూచించారు.

ఈ సందర్భంలో స్పీకర్ శ్రీ వి. పసున్నూరెడ్డి జోక్యం చేసుకొని సమితులు పథకాలను దుర్వినియోగం చేస్తున్నట్టు సభ్యులు అరోపిస్తూ, ఆ పథకాలను కనబడకుండా అడేపథంగా ఉపయోగించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నట్టుగా వున్నదని సమర్థించారుగా సభ్యులు మొదలైన సభ్యులు.

ఈ సందర్భంలో స్పీకర్ శ్రీ వి. పసున్నూరెడ్డి జోక్యం చేసుకొని సమితులు పథకాలను దుర్వినియోగం చేస్తున్నట్టు సభ్యులు అరోపిస్తూ, ఆ పథకాలను కనబడకుండా అడేపథంగా ఉపయోగించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నట్టుగా వున్నదని సమర్థించారుగా సభ్యులు మొదలైన సభ్యులు.

సమితి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేయడానికి కూడా సమితులు అనుమతించలేదని కొంతమంది సభ్యులు అరోపించారు. ఈ కేసుల విషయంపై మంత్రి దృష్టి సారించాలని వారు కోరారు.

ఈ విషయంలో విచిత్రమైన కేసులను తమ దృష్టికి తీసుకొనిరావాలని మంత్రి సభ్యులను కోరారు. అట్టి సందర్భాలను కలవడ తాము సభలో చెబుతున్నామని, ఉద్దేశపూర్వకమైన కేసులు కావాలని మంత్రి కోరడం కొంపముంచుతుందని సభ్యులు విరసన తెలిపారు.

ఈ ప్రశ్నపై అరగంటసేపైనా తర్వాత జరిగిన మంత్రిమండలి సమావేశం సంతృప్తికరమైన సమాధానం లభించలేదు.

కాగా సభ్యుల్లోని సమితి సభ్యుల్ని ఇప్పుడుకంటే వుండే అధికారం సమితి అధ్యక్షులకు కలదా? అని శ్రీ గొర్రెపాటి బుచ్చి అప్పారావు ప్రశ్నించగా, తాము చట్టాన్ని పరిశీలించవలసి వున్నదని మంత్రి సమాధానం ఇచ్చారు.

అసెంబ్లీ సమావేశం జరుగుతుండగా జిల్లా అభివృద్ధి సంఘం సమావేశాలను జరపవలసిన తాము కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసినట్టు శ్రీ మాలే వెంకటనారాయణ ప్రశ్నకు శ్రీ రామస్వామి సమాధానం చెప్పారు.

అంతకుముందు శ్రీ రాజేశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ పంచాయతీరాజ్ పూర్వస్థితికి తగ్గట్టు తకరమల్లైన సమితి సిబ్బందిని ప్రభుత్వానికి ఇంకా అందలేదని పేర్కొన్నారు.

సర్పంచుల తొలగింపుపై మంత్రి "అసమగ్రమైన" సమాధానం అందజేసినట్టు శ్రీ వాగిరెడ్డి పేర్కొనగా వారిరువురి మధ్య కొంతసేపు వాగ్వివాదం జరిగింది.

శ్రీ వర్ధనమయ్య ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ అధికారాన్ని దుర్వినియోగం చేసినందుకు నెల్లూరుజిల్లాలో 23 మంది సర్పంచులను పెంచారని సమాధానం దక్కు తీసుకొనే అధికారాన్ని తొలగించినట్టు తెలియజేశారు.

అధికారాన్ని తిరగదుర్వినియోగం చేసినందుకు వారిలో కొందరికి డబ్బును తీసుకొనే అధికారాన్ని తీసివేసినది లేదీ చెప్పాలని శ్రీ వాగిరెడ్డి కోరారు. ఈ వర్షగైకొనే ముందు సర్పంచులకు "షోకాజ్" నోటీసులు జారీచేశారా? అని అయన ప్రశ్నించారు.

సర్పంచులు తప్పిన వెంటనే డబ్బుతీసుకొనే అధికారులను తొలగించడం జరుగుతుందని మంత్రి చెప్పారు. సర్పంచులకు "షోకాజ్ నోటీసు"లు ఎందుకు తీర్చినను గురించిన సమాధానం తనవద్ద లేదని శ్రీ శేష రామస్వామి సమాధానం చెప్పారు

దానిపై పూర్తి సమాధానం కావాలని ఎలవుడు సభ్యులు కోరగా, ఈ సమావేశం ముగిసేలోగా ఆ సమాధానాన్ని అందజేయగలనని మంత్రి వాగ్దానం చేశారు.

బియ్యం, పప్పు మిల్లు కార్మికుల వేతనాల నిర్ణయం

రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24—బియ్యం, పిండి, పప్పు మిల్లులలోను, రోలర్ ఫ్లోర్ మిల్స్‌లోను పనిచేస్తున్న కార్మికులలో కొన్ని తరగతులకు కనీస వేతనాలను నిర్ణయించి, మిగిలిన తరగతుల కనీస వేతనాలను సవరించే ముసాయిదా ప్రతిపాదనలను ప్రభుత్వం ప్రకటించింది.

ఏప్రిల్ 24 వ తేదీన లేదా అంతర్వాత ఈ ప్రతిపాదనలను పరిశీలించమన్నట్టు అధికార ప్రకటన తెల్పుతున్నది.

ఈ ప్రతిపాదనల ప్రకారం బియ్యం పిండి, పప్పు మిల్లులలో నెలవారి కనీస వేతనాలు 60 నుంచి 175 వరకు వుంటాయి.

రోలర్ ఫ్లోర్ మిల్స్‌లో నెలవారి కనీస వేతనాలు 65 నుంచి 120 రూపాయల వరకు వుంటాయి.

ఈ వేతనాలు పైన కీపరి నుంచి మేనేజరి వరకు గల సిబ్బంది తరగతుల కార్మికులకు వర్తిస్తాయి.

హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కార్నిలియస్ ఫిబ్రవరి 23 వ తేదీన పత్రికలతో మాట్లాడుతూ, కండెన్సర్ లకు పట్టబడిన పెట్రోలియం ప్లాంటు, ప్రత్యేక పరికరాలను పంపాలనికి పని చేయగలమని తెలియజేసినట్టు మద్రాసువార్త.

బెజవాడ యిజమోనిపై హక్కుల తీర్మానం

శ్రీ గున్నయ్య ప్రతిపాదన

స్పీకర్ చేత కమిటీకి నివేదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24— ఒక సమస్యకుమాత్రమే తనకు వ్రాసిన లేఖ విషయమై కాంగ్రెసు సభ్యుడు శ్రీ పోలుల గున్నయ్య తెచ్చిన ఒక హక్కుల తీర్మానాన్ని పరిశీలించ యోగ్యమైనదిగా నిర్ణయించింది. కమిటీకి ఒప్పజెప్పడానికి తగిన తీర్మానం తనవద్ద లేదని శ్రీ శేష రామస్వామి సమాధానం చెప్పారు

దానిపై పూర్తి సమాధానం కావాలని ఎలవుడు సభ్యులు కోరగా, ఈ సమావేశం ముగిసేలోగా ఆ సమాధానాన్ని అందజేయగలనని మంత్రి వాగ్దానం చేశారు.

శ్రీ గున్నయ్య ప్రతిపాదన స్పీకర్ చేత కమిటీకి నివేదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24— ఒక సమస్యకుమాత్రమే తనకు వ్రాసిన లేఖ విషయమై కాంగ్రెసు సభ్యుడు శ్రీ పోలుల గున్నయ్య తెచ్చిన ఒక హక్కుల తీర్మానాన్ని పరిశీలించ యోగ్యమైనదిగా నిర్ణయించింది. కమిటీకి ఒప్పజెప్పడానికి తగిన తీర్మానం తనవద్ద లేదని శ్రీ శేష రామస్వామి సమాధానం చెప్పారు.

ఈ తీర్మానంపై చర్చ జరపవలసిన అవసరం లేదని తాము భావించామని అందుచేత దాన్ని పరిశీలన కమిటీకి పంపించామని స్పీకర్ వివరించారు.

సర్వీసుల్లో బిసి యజమాని శ్రీ పాలవర్ల పట్టాభి తనను "దున్నపోతుల గున్నయ్య" అని పిలుస్తూ తనకు ఒక లేఖ వ్రాసినట్టు శ్రీ గున్నయ్య హక్కుల తీర్మానంలో ఆరోపించారు.

ఫిబ్రవరి 18 వ తేదీన అసెంబ్లీకి మోటారు బండ్ల చట్టం సవరణ బిల్లుపైచర్చ జరుగుతున్నప్పుడు ప్రసంగిస్తూ 30 నుంచి 40 వరకు పోయే బస్సులో మూడుమంది ప్రయాణీకులను కూడా ఎక్కిస్తున్నట్టుగా తాను చెప్పిన విషయాన్ని బస్సు యజమాని తన లేఖలో ప్రస్తావించినట్టు శ్రీ గున్నయ్య తెలిపారు.

తెలుగులో వ్రాసిన ఆ లేఖ పూర్తి పాఠాన్ని సభలో స్పీకర్ చదివి వినిపించారు.

ఆ లేఖలో కొన్ని అంశాలు ఇవి:

"బస్సులో ఎక్కేవారందరు మీ పైళ్ళవారే అయితే అది 20 మందికి కూడా దాటదు. అలాంటి పద్ధతులు ఎక్కడైనా వున్నవంటె ఒక్క మీ జిల్లాలోనే పల్లి రాజగోపాలరావు బస్సుల నడపలేదు.

"ఇటీవల కొంగ్రెసు మహాసభల అనంతరం కొనసాగిన ముఖ్యమంత్రి శ్రీ వి. బ్రహ్మానందరెడ్డి బస్సుకు 250 రూపాయల చొప్పున నమూనా చేశారు. ఓటర

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

నడిసముద్రంలో నౌకనుంచి తప్పించుకున్న

సావర్కార్ సాహసగాథ

ఫిబ్రవరి 26 వ తేదీన విప్లవ వీరుడు శ్రీ వినాయక్ దామోదర్ సావర్కార్ వర్ధంతి సందర్భంగా ఆయన బ్రిటిష్ ప్రభుత్వం నిర్బంధంలో నౌక నుంచి తప్పించుకుపోయిన వీర గాథను ఇక్కడ ప్రచురిస్తున్నాము. ఎడిటర్.



శ్రీ వామన్ హెచ్. ఎండీట్

1910 లో మన దేశ చరిత్రలో మహోత్తేజకరమైన సంఘటన జరిగింది. ఆ సంవత్సరంలో జరిగిన ఒక సంఘటన ఇండియా, బ్రిటన్, ఫ్రాన్సులను వూపివేసింది. బ్రిటన్‌లోని లండనుంచి 26 సంవత్సరాల వయస్సుగల యువకుని తీవ్రమైన పోలీసు బందోబస్తుతో ఎస్. ఎస్. మోరియా అనే నౌకలో బ్రిటన్ నుంచి ఇండియా తీసుకువస్తున్నారు. ఇండియాకు ఈ యువకుని ఎందుకు తీసుకు వెళ్ళటం ఎలాగన్నది బ్రిటిషు అధికారులకు, పోలీసులకు విదితమయింది.

ఆయన పేరు వినాయక దామోదర్ సావర్కార్. అప్పుడాయన "అభినవ భారత్" అనే విప్లవ సంస్థకు అధ్యక్షుడు. ఆయన కవి, రచయిత, ఇంగ్లీషు, మరాఠీ, హిందీలో గొప్పవక్త.

శ్రీ సావర్కార్‌ను కొనివస్తున్న ఓడ ఇంగ్లీషువారు దాటిమార్సియల్స్ ప్రాంతం మీదుగా ఇండియా రావలసి వుంది. కాని అలా కాకుండా లండన్ నుంచి నిస్సా అనే పట్టణం గుండా రావాలని తర్వాత నిర్ణయం జరిగింది.

వీరసావర్కార్ మనస్సులో కల్లోలం జనుకుదిరింది. ఓడలో ఎక్కినప్పటి నుంచి తప్పించుకుపోయే మార్గాలను ఆయన అన్వేషిస్తున్నారు. కాని కనీస తప్పించుకుపోతే, స్వాతంత్ర్యమూ కి ఎంతో సేవచేయగలుగుతాడు కాని, అది అంత సులభం కాదు ఎందువల్లనంటే ఆయనపట్ల ఉన్న జాగ్రత్త అలాగున్నది బ్రిటిషు అధికారులకు.

పుస్తకాలు

ప్రాచీన భారత రాజనీతి శాస్త్రం — దాని పరిణామాలు

"మీది విరంకుశ పరిపాలనా" అని ఎవరేనా భారత జాతీయవాదులు విమర్శించినా వారంటించిన కొత్తలో "మరొక పద్ధతిన పరిపాలన మీ చరిత్రలో వున్నదా?" అని వాడు ప్రశ్నిస్తూ వుండేవాడు. "ప్రజాస్వామ్య పద్ధతుల్లో మాకు కావాలి" అని మనవాళ్ళు కోరగా "దాని ముక్కు ముఖాలైనా మీకు తెలియవు. మీకేమీ తెలియదు. ఏ ప్రాచీన గ్రంథాలు తెలియవు. ప్రజాస్వామ్య పద్ధతులలో మీరు మీ పూర్వ పద్ధతులను కలిపి పాలించాలి, ఇందుకు కొన్ని శతాబ్దాలు కావాలి," అని ప్రత్యుత్తరం యిస్తూ వుండేవాడు.

ఈ పరిస్థితిలో పాతికేళ్ళనాటి మన రాజులు, మన పత్రికలు విరంకుశులు కారని, ధర్మశాస్త్రాన్ని పద్ధతిగా పాటించి పరిపాలించే వారని, ఉదారంగా ప్రజలు, వారి అమాత్యమండలి ఎదనీ శ్రద్ధతో కొన్ని లేఖలు వ్రాసారని, ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశంలో కొన్ని ప్రాంతాలలో పరిఢవిల్లినట్టు చెప్పడానికి చారిత్రకాధారాలు కనబడుతున్నాయని, దేశం మొత్తంలో సామాజిక స్వపరిపాలన కొనసాగుతూ వుండేదని భారత జాతీయవాదులు విదూషించడానికి ఇంగ్లీషు భాషలో వ్రాసిన పుస్తకాలు ఎన్నో వచ్చాయి. అప్పటికే భారతీయ రాజనీతిశాస్త్రాన్ని గురించి వారు ప్రత్యేక గ్రంథాలను వ్రాయక పోయినా, వాటి రచనకు తత్త్వగల పాదన నిచ్చి తీర్చి కొంతవరకు సేకరించారు. తరువాత 1907 లో శ్రీ ఎ. సి. దాస్ ఒక పెద్ద వ్యాసాన్ని వ్రాస్తూ "విరంకుశ పరిపాలన తప్ప మరొకటి భారతీయులకు తెలియదు" అని చేస్తున్న శ్రీ ఆర్. డేం. ప్రజాస్వామ్య సంస్థలు వారు పూర్తిగా కళ్ళముందే జరిగిన ఆపరిచితులనడం పొరపాటు" అనే ధోరణిలో వాదించారు. తరువాత నాలుగేళ్ళకు శ్రీ కృష్ణస్వామి అయ్యంగారు పోళ్ళ ప్రామాణ్యంలో ప్రజలకు స్థానిక స్వపరిపాలనాధికారం వుండేదని, పంచాయతీలకు ఎన్నికలు అయ్యేటట్టు వుండేవని విరూపిస్తూ వారాలు, మరి అయిదారేళ్ళకు (1912-13లో) శ్రీ కె. పి. జయస్వాల్ ఇద్దరు కాలంలో రాజ్యాలు ఎలా కాక, మరి కొన్నిసార్లు ప్రజాస్వామ్యాలుగా వుల్లసిల్లినవని, ఇంతటి ఉత్తమ ప్రజాస్వామ్య రాజ్యాలు ప్రపంచ చరిత్రలో మరెక్కడా లేవని అందుగా కానవస్తాయని "హిందూ రివ్యూ"లో వరుసగా కొన్ని వ్యాసాలు ప్రచురించారు. ఈ వ్యాసాలన్నీ తరువాత అయన "హిందూ పాలిటీ" అనే పేరుతో పుస్తకరూపంలో వెలువరించారు.

భారత రాజనీతిశాస్త్రాన్ని గురించి తొలి పరిశోధక గ్రంథం మిదే. ఎవరో కొన్ని తీర్మానాలు అంచనాలతో కూడిన వని ఇంకా పరిశోధకులు అటువంటివి వాటిని త్రోసిపుచ్చినా, అనేక విధాల ఇది గొప్ప రచన. భారత రాజనీతిశాస్త్రాన్ని గురించి శ్రీ జయస్వాల్ తరువాత ఎవరి పరిశోధనలు చేసి ప్రామాణిక గ్రంథాలను వ్రాసిన శ్రీ డి. ఆర్. భండార్కర్, శ్రీ ఆర్. సి. మజుందార్, శ్రీ పి. కె. పర్వాల్ మున్నగువారందరు శ్రీ జయస్వాల్‌ను మార్గదర్శిగా స్వీకరించారు.

భారత రాజనీతిశాస్త్రాన్ని గురించి పరిశోధనలు చేసేవారికి ఒక పెన్నిధిగా కొట్టవచ్చిన "అర్థశాస్త్రం" వ్రాతప్రతి 1905లో లభించింది. మైసూరిప్రచురిత ఈ రచన సరిగా బోయినట్టు, దాని ప్రతి లభ్యం కాగల తరువాత మరి పదేళ్ళట్టు మన పరిశోధకులు తీర్మానించుకున్న మీద ఇది అదే తరువాతనే 1909 లో లభించింది. తంజావూరులో లభించిన ఒక వందేళ్ళకు దాన్ని పైమాదు ఓరియంటల్ లైబ్రరికి అందజేశారు. దానికి శ్రీ శ్యామశాస్త్రి ఒక ప్రముఖుడిన్ని కారణాన కూడా అయన ఉన్నాడాలు సంపుటి తరిగి లభ్యం కావడం పరమోత్సాహపడవలసిన విషయం.

భారతీయ రాజనీతి శాస్త్రం ఉపయోగపడు ఈ మధ్య వెలువడిన గ్రంథాలలో మరొకటి సంగం యుగానికి సంబంధించినదిగా, దీని "సంగం పాలిటీ" అనే పేరుతో శ్రీ యస్. కృష్ణస్వామి అయ్యంగార్, పి. టి. శ్రీనివాస్ అయ్యంగార్, కె. వి. వీరరాఘవాచార్య, టి. వి. మహాలింగం, వి. ఆర్. రామచంద్రదీక్షితర్ ప్రభృతులు ఇంగ్లీషులో వాటిని రచించారు. కేవలం సంగం యుగం లోని రాజకీయ వ్యవస్థను గురించి మాకు తెలిసినంతవరకు శ్రీ సుబ్రహ్మణ్యంగారిని మించి పెద్ద గ్రంథం వ్రాసినవారు మరొకరు లేరు.

భారతీయ చారిత్రక పరిశోధకులలో చారిత్రక పరిశోధన పద్ధతులలో వారి దృక్పథం మరొకటి ఇంగ్లీషు వ్యాసంగా అదిలో అయిన దీన్ని వ్రాశారు. అదే ప్రస్తుతం గ్రంథ రూపంలో వెలువడింది.

సంగం యుగానికి మాత్రమే పరిమితం కాకపోయినా దక్షిణభారతంలో ప్రాచీన రాజ్యాంగ వ్యవస్థను గురించి ఇదివరలో కొన్ని గ్రంథాలు వచ్చాయి. శ్రీయుతులు యస్ కృష్ణస్వామి అయ్యంగార్, పి. టి. శ్రీనివాస్ అయ్యంగార్, కె. వి. వీరరాఘవాచార్య, టి. వి. మహాలింగం, వి. ఆర్. రామచంద్రదీక్షితర్ ప్రభృతులు ఇంగ్లీషులో వాటిని రచించారు. కేవలం సంగం యుగం లోని రాజకీయ వ్యవస్థను గురించి మాకు తెలిసినంతవరకు శ్రీ సుబ్రహ్మణ్యంగారిని మించి పెద్ద గ్రంథం వ్రాసినవారు మరొకరు లేరు.

భారతీయ చారిత్రక పరిశోధకులలో చారిత్రక పరిశోధన పద్ధతులలో వారి దృక్పథం మరొకటి ఇంగ్లీషు వ్యాసంగా అదిలో అయిన దీన్ని వ్రాశారు. అదే ప్రస్తుతం గ్రంథ రూపంలో వెలువడింది.

సంగం యుగానికి మాత్రమే పరిమితం కాకపోయినా దక్షిణభారతంలో ప్రాచీన రాజ్యాంగ వ్యవస్థను గురించి ఇదివరలో కొన్ని గ్రంథాలు వచ్చాయి. శ్రీయుతులు యస్ కృష్ణస్వామి అయ్యంగార్, పి. టి. శ్రీనివాస్ అయ్యంగార్, కె. వి. వీరరాఘవాచార్య, టి. వి. మహాలింగం, వి. ఆర్. రామచంద్రదీక్షితర్ ప్రభృతులు ఇంగ్లీషులో వాటిని రచించారు. కేవలం సంగం యుగం



చింతలరాయని దేవాలయ స్తంభాలు

(కాడపతి)

భాషలో ఉద్దేశించినవారి సంఖ్య బహు పరిమితం. ఈ పరిమితవర్గానికి చెందిన పండితుడు శ్రీ సుబ్రహ్మణ్యం. తమిళచరిత్రలో సంగం యుగానికి చెందిన సాహిత్యాన్ని అయన క్షుణ్ణంగా చదువుకున్నారు. పల్లవులకు పూర్వపు తమిళసాహిత్య సూచికను ఇదివరలో అయన ప్రచురించారు కూడా. ఇదే సమయంలో అయన అమూల్య వ్యాసకర్త ఎంతో ధనాఢ్యులతో ఉత్తమ శిక్షణ పొందారు. ఈ రెండు ప్రజలను పుస్తకరించుకొని, సంగం యుగానాటి రాజ్యాంగ వ్యవస్థను గురించి, నాటి మత, సాంఘిక పరిస్థితులను గురించి నాటి సాహిత్య పరిస్థితులను గురించి అయన ఉత్తమ గ్రంథాన్ని రచించారు. ఈ విషయాలకు సంబంధించినంత వరకు ప్రామాణిక గ్రంథంగా దీన్ని పండితలోకం చాలా కాలంపాటు గుర్తించగలదని మామూలుకు మేము నమ్ముతున్నాము.

తమ చరిత్రలో సంగంయుగాన్ని స్వర్ణయుగంగా తమిళులు భావిస్తారు. ఆ కాలంలో చిత్ర, శిల్పకళలు ఇంతగా వికసించివుండక పోవచ్చుగాని సాహిత్యం మహోన్నత శిఖరాలను అందుకొన్నది.

తిరువళ్ళువార్, ఇళ్లంగో, పత్తనార్ ప్రభృతి మహాకవులందరు అయ్యింలో వర్ధిల్లిన వారే, అది తమిళ ప్రతిభ ప్రత్యేకంగా వికాసంపొందిన యుగం కాబట్టి దాన్నుగురించి ఎన్ని పుస్తకం ఎంతో ముఖ్యమైంది.

Evolution of Indian Polity by R. Shama Sastry Rs. 15/- Published by M. S. Srinivas, 2946, 'Asutosh', Chamundipuram, Mysore-4

Sangam Polity by N. Subrahmanian. Asia Publishing House, Ballard Estate, Bombay-1.

దక్షిణాఫ్రికా

త్తర తమ విశేషాలతో ఆ దేశాన్ని వ్యవహరించే దేశాలు. ఇండియా పక్షంగా ప్రవర్తించడం ఎన్నో వున్నాయి. అయితే, ఇందుకు విరుద్ధ దేశం ఒక్క దక్షిణాఫ్రికా మాత్రమే. శ్వేతేతర జాతులను హీనంగా చూస్తున్నందుకు, క్రూరంగా హింసిస్తున్నందుకు దాని ప్రభుత్వం సిగ్గుపడడంలేదు సరిగదా, శ్వేతజాతి సంస్కృతిని తాను పరిరక్షిస్తున్నట్టు గర్వపడుతున్నది.

దక్షిణాఫ్రికాలో గాంధీ వచ్చిన తరువాత శ్వేతజాతి అహంకారాన్ని దిక్కరించి, దాని అన్యాయాలను ప్రతిఘటించి వున్నందున, ఎట్టి నిర్బంధ విధానాలను అది అనుసరిస్తున్నదో మనకు పూర్తిగా తెలుసు. తక్కిన ప్రపంచానికి ఇప్పుడిప్పుడే ఈ విషయం అవగతమౌతున్నది.

దక్షిణాఫ్రికా జాతి వివక్షణ విధానాలను బహుళజాతిసమితి ఎన్నోసార్లు ఖండించింది అయినా, దక్షిణాఫ్రికా ప్రభుత్వం లక్ష్యపెట్టలేదు; బహిరంగ ప్రపంచం గట్టి నిర్బంధ విధించకపోతే, మున్ముందు అది లక్ష్యపెట్టబోదు కూడా.

దక్షిణాఫ్రికా నిర్బంధ వైఖరివల్ల, దాని క్రూర విధానాలవల్ల అక్కడి శ్వేతేతర జాతుల విద్య, సంస్కృతి మొదలైనవి ఎంత వరకు, ఏ విధంగా దెబ్బతింటున్నవో వివరించి, ఒక విశేషకను ప్రచురించవలసిందిగా బహుళజాతి సమితి తన యాజమాన్యంకింద వున్న ప్రపంచ విజ్ఞాన సమితి (యునెస్కో)ను కోరింది. అటువంటి ప్రచురణ ఇప్పుడు వెలువడింది. దక్షిణాఫ్రికా ప్రభుత్వ విధానాలు మానవతకే మచ్చ గా వున్నట్టు, అవి ప్రపంచశాంతికి భంగం కలిగించగల ప్రమాదం వున్నట్టు అది అనేక విధాలుగా స్పష్టం చేస్తున్నది. అయితే, తనను, తన విధానాలను కఠినంగా విమర్శిస్తున్న ఈ విశేషకను దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఒక మచ్చుగా కాక, ఒక పెద్దగా కొనగా దాని పైన మనం ఆశ్చర్యపడ నక్కరలేదు.

Apartheid. Orient Longmans Ltd., Madras-2. Rs. 7.20.

ప్రగతి ప్రచురణలు

లెనిన్ గురించిన పరిస్మృతులు: అనువాదం: జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి. వెల: 55 పైసలు. వి. ఐ. లెనిన్: పోటీ యేట పోటీలిస్తు ప్రజాస్వామ్యం రష్యన్ నుంచి అనువాదం: పుప్పల లక్ష్మీరావు. వెల: రు 1.80.

ఈ రెండు పుస్తకాల ప్రచురణ: ప్రగతి ప్రచురణాలయం, మాస్కో. ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్డు, విజయవాడ-2.



రూ. 20/-. వాయిదా పద్ధతిలో జూలై '68 ప్రారంభం. అల్ ఫ్రీక్వెన్సీ 8 ట్రాన్సిస్టర్ జపాన్ గ్యారంటీ 3 సంవత్సరాలు. ఈ రోజే ఇంగ్లీషులో మీ ఆర్డరు బుక్ చేయండి. వివరాలు కూడా కావలెను.

NATIONAL ENGG, Co. (A. V.)
P. B. No 1080, DELHI.

అఖిల భారతీయ సంస్కృత సాహిత్య సమ్మేళనం పరీక్ష కేంద్రాలకు నోటీసు

తెలుగు హైయరీ పరీక్షలకు అఖిల భారతీయ సంస్కృత సాహిత్య సమ్మేళనం నిర్వహించే కేంద్రాలకు అధికారులైనవారికి, పిడుగురాళ్లలోని మన ఆంధ్ర అసోసియేషన్ పై పట్టి పిల్లలు ఉన్నారు లేదా పట్టి చూడన చేయదలచినను దయచేసి ఈ విధానాలకు వ్రాయండి (ఇంగ్లీషులో మాత్రమే):— డా॥ కె. మాధవాచార్య, సంస్కృత, సాహిత్య సమ్మేళనం, సిస్టర్స్ కాలేజి, బాందాబాద్, ఏ. పి. హాక్రిస్టు, బొంబాయి-4. సమ్మేళనం నిర్వహించిన వివిధ కోర్సులకు పాఠ్యపుస్తకాలను నిర్ణయించడానికి హిందీ, సంస్కృతం ఇంగ్లీషు తెలుగు సాహిత్య పట్టివిద్వాన్. అండ్ రిటయిలు తమ ప్రచురణలను అయిదేసి ప్రతులను పంపవలసిందిగా విజ్ఞప్తిచేయడమైనది. పుస్తకాలను బొంబాయి అడ్రసుకు మాత్రమే పంపవలెను. సంస్కృత పాఠశాలలు, హిందీ & తెలుగు పండితులు & తెలుగు & సంస్కృతం పండితుల గురించి డైరెక్టరీ మేము తయారుచేస్తున్నాము. పండితులు & పండితులు తమ వివరాలు ఇవ్వగలరు. ప్రధానోపాధ్యాయుడు, రామకృష్ణ కాలేజి, బాందాబాద్, ఏ. పి. హాక్రిస్టు, బొంబాయి-4 సమ్మేళనం నిర్వహించిన వివిధ కోర్సులకు పాఠ్యపుస్తకాలను నిర్ణయించడానికి హిందీ, సంస్కృతం ఇంగ్లీషు తెలుగు సాహిత్య పట్టివిద్వాన్. అండ్ రిటయిలు తమ ప్రచురణలను అయిదేసి ప్రతులను పంపవలసిందిగా విజ్ఞప్తిచేయడమైనది. పుస్తకాలను బొంబాయి అడ్రసుకు మాత్రమే పంపవలెను. సంస్కృత పాఠశాలలు, హిందీ & తెలుగు & సంస్కృతం పండితుల గురించి డైరెక్టరీ మేము తయారుచేస్తున్నాము. పండితులు & పండితులు తమ వివరాలు ఇవ్వగలరు. ప్రధానోపాధ్యాయుడు, రామకృష్ణ కాలేజి, బాందాబాద్, ఏ. పి. హాక్రిస్టు, బొంబాయి-4 సమ్మేళనం నిర్వహించిన వివిధ కోర్సులకు పాఠ్యపుస్తకాలను నిర్ణయించడానికి

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీసు

10-2-2 ఎస్ గార్డ్స్, హైదరాబాద్-4.

టెండరు నోటీసు

నం. హెచ్ఎల/1/68 తే/22.2.68,

1968 మార్చి 15వ తేదీ నుంచిగాని తేదా తరువాత కర్టయిలింగ్ అయ్యేటటి తేదీ నుంచి రెండు సంవత్సరాల కాలానికి తమిళనాడు (గుంటకల్లు) లోను మరియు ఆంధ్ర ప్రాంతాలలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన వారికి గోదాంగ్లవద్ద సహాయకార్యాల్లో సరుకు ఎక్కించుట, దింపుట, రవాణాచేయుట ముప్పుగుంటకి కంట్రాక్టర్లు టెండరుకొరకు రీజినల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

టెండర్/లను ఎం. ఓ. ద్వారా చెల్లించి అయిదు రూపాయలు మాత్రమే తిరిగి నివ్వబడుతుంది కర్తృత వారంలో టెండర్లు (నాట్ ట్రాన్స్ఫరబుల్) రీజినల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి 7.3.1968 న లేదా రాయంతరం అందు గుంటలలోగా చేరాలి. మొదటి దరఖాస్తు పరిశీలనకు 1,000 రూ మొత్తాన్ని రీజినల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి చెల్లించి రసీదు పొందవలెను. ఈ రసీదు లేకుండా దరఖాస్తు పరిగణనలోకి రాదు. ఈ రసీదు ఎవరికి వర్తిస్తుంది. ఈ రసీదు ఎవరికి వర్తిస్తుంది. ఈ రసీదు ఎవరికి వర్తిస్తుంది

"ప్రేమకథ"లో రవిచందర్, కె. ఆర్. విజయ

చిత్రజ్యోతి

తెలుగు చిత్రవార్తలు

నవభారత్ ఫిలిమ్స్

ఫిబ్రవరి 18న గోల్డన్ స్టూడియోలో నవభారత్ ఫిలిమ్స్‌వారి జానపద చిత్రానికి షూటింగ్ ప్రారంభోత్సవం జరిగింది. చలనచిత్ర రంగంలోని ప్రముఖులు దీనికి విచ్చేశారు. కొప్పరపు కవి సుబ్బరామయ్య స్క్రిప్టు సమకూర్చారు. స్వీట్ అండ్ స్వీట్ శ్రీ కె. బి. జగన్నాథ్ పాటలు రాసి సుబ్రహ్మణ్యం అనే కొత్త గాయకుడు పాడాడు.

"ఎందుకు ఎందుకు ఎందుకు
తుందుమామ గిరి గిరి గిరి గిరి తిరుగుతుంటివే
చందమామ"

ఈ పాటను పింగళి నాగేంద్రరావుగారు రచించగా మొదటి రోజున కాంతారావు, రాజశ్రీల మీద చిత్రీకరించబడింది.

ఒకటి రెండు, మూడు
ఒకటి నీవు
రెండు నేను

"ముగురు మరాఠీలు" లో మిక్కిలినేని

మూడు మూడు
ఒకటి రెండు కలసి మూడు
తోడింపి చూడు మూడు
ఒకటి, రెండు మూడు.
అప్పుడే అందగాడు అతడే నాకుతోడు
లాలించి నాచెంత నేడు
పూలింపక చేసాడు

ఈ పాట కూడా కాంతారావు రాజశ్రీల మీద చిత్రీకరించబడింది. పై రెండు పాటలను బాలసుబ్రహ్మణ్యం, సుశీల పాడారు. కథ, సంగీతం పింగళి నాగేంద్రరావు; కెమెరా: వేణు; సంగీతం: సత్య; ఎడిటింగ్: కె. యస్. అరవాన్; అసోసియేట్ డైరెక్టర్: కృష్ణ

"దబ్బాయుడు - పబ్బాయుడు" లో నాగేష్, భో

శ్రీ ఎస్. వి. రంగారావు తీస్తున్న రెండవ సాంఘిక చిత్రంలో గాయని సుశీల ఏదో పాటను గురించి సూచన లిస్తున్న శ్రీ రంగారావు. సంగీత దర్శకుడు శ్రీ సాలూరి హనుమంతరావు.

చిత్రసమీక్ష

"తక్ దీర్"

వివాహమై ముగ్గురు పిల్లలు పుట్టి, వారు పెద్దయిన తర్వాత భర్త చనిపోతే, అభాగ్య పిల్లల క్షేమము కోసమైనా పునర్వివాహం చేసుకోవచ్చునా? అన్న ప్రశ్న "తక్ దీర్" చిత్రంలో కథావస్తువు.

గోపాలి సంగీతం మాధుర్యం, పేదరికంతో బాధపడుతున్న భార్య తొలి దశ ప్రేమను, పిల్లల అనురాగాలని అస్తిగా భావించి కాలక్షేపం చేస్తున్నాడు. జీవనోపాధికోసం అతడు ఓడపై ఉద్యోగానికి వెళితే ఓడ ముంగిపోతుంది.

గోపాల్ పరిస్థితి దారుణ మలిపిస్తుంది, అతడి దారిద్ర్య బాధ మరింత తీవ్రమవుతుంది. పిల్లలు పస్తుపడుతున్నారు. ఇవన్నీ భరించలేక తనను చిన్నప్పుడు ప్రేమించి తనను తిరస్కరించిన విజయ బాబును తప్పనిసరిగా పెళ్ళిచేసుకున్నాడు.

నౌకాశ్రయంలో పనిచేయడానికి వచ్చిన గోపాల్ మరణించాడని తెలుసుకున్న గోపాల్ మాజీ ప్రేయసి పూర్వస్మృతి కోల్పోయి పిచ్చివాడివలె తిరుగుతున్న అతడికి తాను తిరగబడి వాడినవాటు పడిపోయి, దాంతో పూర్వస్మృతి వచ్చి స్వస్థులాయి తిరిగివచ్చి, తన భార్య పునర్వివాహం చేసుకోవడంచూసి, పిల్లల వారి దన్నతనస్థితికి కుంగిపోకగిలిచడం యి తెలిసి వెళ్ళిపోతాడు. చివరకు, తర్వాత తగ్గుట్టు కుమార్తె గిలితో అతడికి పెళ్ళి తు జరుగుతుంది. అమెను ఒక దుష్టుడు వారి సు క్షించి, చివరకి భార్యచేత గుర్తించ డ పడి, విజయబాబు కూడా ఇది



"తల్లి ప్రేమ"లో రామారావు, సావిత్రి

"రణభేరి"

ఎ. ఎస్. ఆర్. వారి "రణభేరి" విశాలాంధ్రలో విజయవంతంగా నడుస్తున్నది. దీనికి శ్రీ కొమ్మనూరి మన్నారావు సమకూర్చిన అందమైన కథ. శ్రీ గిడుగు రామమూర్తి సూర్యం స్క్రీన్‌ప్లే మంచి కెంపోను సృష్టించాయి.

తెలుగు కుర్రవాడు, గోపాల్‌ను తుదముట్టించాలని అతడు అంగరక్షకుడు పూర్ణచేత తన గదిలో నక్కచేస్తున్నంతవరకు ఆ గదిలో ఒక ప్రమాదకరమైన ప్రాంతానికి సంపు తాడు. ఇంతలో పిల్లలువచ్చి తండ్రిని రక్షించుకొంటారు. విజయబాబు మరణిస్తాడు. గోపాల్ తన కుటుంబంతో సుఖమౌతాడు.

దీనిలో ముఖ్యమైన పాత్ర గోపాల్ ది.

"శివరాత్రి మహాత్మ్యం"

ప్రముఖ డాక్యుమెంటరీ చిత్ర నిర్మాత ఎస్. కల్యాణరావు అండ్ కంపెనీ (తిరుపతి) వారు ఈ నెల 26, 27 తేదీలో విజయవాడలో జరిగే "మహాశివరాత్రి" ఉత్సవాన్ని, రథోత్సవాన్ని శ్రీ కనకదుర్గమ్మ శ్రీ మల్లికార్జున స్వామి ఇంద్రకీలాద్రి సన్నిధానం, కొత్త శివాలయం, వాతాపి శివాలయం, విజయవాడ విశ్వరూపాలు, కృష్ణవేణి తనకదుర్గమ్మకు గల విశేషాలు, శివరాత్రి మహాత్మ్యాన్ని తెలిపే పద్యాలు చిత్రీకరిస్తారు. ప్రొడ్యూసర్: డి. రెడ్డి; శ్రీ సురటి దుర్గాప్రసాద్; ఫోటోగ్రఫీ: శ్రీ ఎ. చంద్రు. సంగీతం: శ్రీ టి. వి. రాజు, పాటలు: శ్రీ చద్దాలి.

"మజిలీదీది"లో మీనాకుమారి

ఈ వాతావరణ అందమంతా వర్ణనను భరత్ భూషణ్ వక్కగా చూపించారు. లక్ష్మీకాంత్ - ప్యారేలాల్ సంగీతం పాడింది. ముఖ్యంగా "అల్ అల్ హరీ అయా" అన్న పాటమళ్ళీ మళ్ళీ వినిపిస్తుంది. ఈ చిత్ర నిర్మాత కారాదంద్ దర్శకత్వం నిర్మాత ధైర్యానికి కార్యాచరణమైన ఎప్పటికీ అపూర్వమైన ఇతి వృత్తంగల ఈ చిత్రం అందరూ చూడదగింది.

"మాయా మందిర్"

"శభాష్ రంగా" అనే దివ్య గీత చిత్రాన్ని నిర్మించిన నిర్మాత శ్రీ రాజలింగరాజు "మాయామందిర్" అనే ఇంగ్లీషు డబ్బింగ్ చిత్రాన్ని పూర్తిచేసి విడుదలకు సిద్ధంగా వున్నారు. ఈ చిత్రంలో కె. ఆర్. విజయ, రవిచందర్, నాగేష్, ఆనందచిత్ర ముఖ్య భూమికలలో వున్నారు. మాటలు, పాటలు అడుద్ర, కూడ్రు: బాబు, సంగీతం టి. వి. రాజు. దర్శకత్వం: మారన్ - రుదలు పూర్తి.

పై నలుగురు ఒక చక్కటి సాంఘిక చిత్రాన్ని నిర్మించి ప్రముఖ తారాగణంతో ఫిబ్రవరిలోగాని, మే లోగాని సినిమా మీదకు తీయడానికి సర్వప్రయత్నాలు చేస్తున్నారు.

మహాశివరాత్రికి బాలలకు విజయవాడలో సినిమా ప్రదర్శన

విజయవాడ, ఫిబ్రవరి 24— మహాశివరాత్రి పండుగ సందర్భంగా స్థానిక విజయటాకీస్‌లో ఫిబ్రవరి 26వ తేదీన ఉదయం 9.30 గంటకు బాలలకు బసవరి సర్కిల్ వారి "రామభక్త హనుమాన్" తెలుగు చలనచిత్రం ప్రత్యేకంగా ప్రదర్శిస్తారు. బాలల చలన చిత్రోత్సవ కమిటి అధ్యక్షులు జస్టిస్ మల్లయ్య ఈ ప్రదర్శనకు బాలలను ఆహ్వానం 41 పైసలు, 20 పైసలు, బాలలను తీసుకువచ్చిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రవేశంతప్పదు.

"అత్తగారు-కొత్త కోడలు"లో విజయనిర్మల

"అత్తగారు-కొత్త కోడలు"

జనవరి 17వ తేదీ షూటింగ్ ప్రారంభించి ఫిబ్రవరి 24 వ తేదీవరకు విరామం లేకుండా పదిరోజు చిత్రాన్ని నిర్మించడం పూర్తయింది. స్వర్గీయ మల్లాది రామకృష్ణ రచించి రచించబడిన పాటలను ఫిబ్రవరి 21వ తేదీన స్టూడియోలో రికార్డు చేశారు. ఆత్రేయ వ్రాసిన పాటను వాహిని ఏడవ ఫ్లోర్‌లో జయంతి, విజయ నిర్మలపై (ఇద్దరు తొడికోడళ్ళమీద) సుశీల కంఠంతో 20 వ తేదీ నుంచి చిత్రీకరించారు.

ఈ నెల 24, 25 తేదీలలో ఇనడోర్ షూటింగ్ పూర్తయినప్పటికీ శ్రీమతి విజయ నిర్మల నూతన నటి అయినా తక్కువ చిత్రాలలో నటించినా అనుభవంగల నటిగా మీరాయి పాత్రలో లీనమైనట్టుగా రసెస్ చూసినవారు ప్రశంసిస్తున్నారు. ఫిబ్రవరి నెలాఖరు నుంచి మద్రాసు పరిసర ప్రాంతాలలోను, తిరువరంపద్ద పాండిచేరి అనే ప్రాంతంలోను అవుట్‌డోర్ నిర్మాణమవి నిర్మాత శ్రీ దాసరి నారాయణరావు, తమ్మారెడ్డి. కథ: పినిశెట్టి; మాటలు: ఆత్రేయ; సంగీత: ప్రసాద్; దర్శకత్వం: నందివెల్ల ఇల్లాలు ఫేమ్, నిర్వహణ శ్రీ నాగేశ్వరరావు. ఈ చిత్రంలో అత్తగారుగా సూర్యకాంతం, ముగ్గురు అన్నదమ్ములుగా పద్మనారాయణ, హరనాథ్, కృష్ణలు ముగ్గురు తోడి కోడళ్ళుగా పుష్పకుమారి, జయంతి, విజయనిర్మలలు పాల్గొంటున్నారు. హాస్య పాత్రలలో రమాప్రభి, రాజబాబులు వున్నారు. ఆనందమోహన్ ఈ చిత్రంలో చక్కటి పాత్రను నిర్వహించారు. నిడదవోలు వెంకట్రావు.

"టైటిల్ సాంగ్" - పెళ్ళిరోజు

జీవితాన మధువలేము ఒకరోజు
ఇరు జీవితాలు ఒకటిగా ముడిపడేరోజు
అదే పెళ్ళిరోజు పెళ్ళిరోజు
నిన్ను చూడ నీవు నేను ఎవరి కెవరమో
నేడు చూడు నీవు నేను ఒకరికొకరమే
రేపు చూడు పెళ్ళినాడు.
మనసును ఎత్తమై
ఓ.....ఓ
కలిసిపోదుమే
పింగిసుంది చందమామ తొంగిచూచెనే,
మధురమైన తలపులేవో మనకు తెలిపెనో
పూహలన్ని పురకలేసి చిందులాడెనె
ఓ.....ఓ
మనసు పొంగెనో
తలపులందు తెలియరాని వేదియున్నది
వేదినాకి తన్నెమనసు కరుగుచున్నది
తన్నె మనసు కరుగువేళ
కీడియ మెందుకు
రా ముందుకు"

పై పాటను రాజశ్రీ వ్రాశారు. మధుర శ్రీనివాసులు పాడగా జమున, హరనాథ్‌ల మీద "సూర్య చంద్ర" సంస్థవారు ఫిబ్రవరి 18 న వీనస్ స్టుడియోలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సమక్షంలో సాయంకాలం పదిన్నర గంటలకు చిత్రీకరించారు. ఇప్పటికి ఏడు రీళ్ళకు పైగా పూర్తి అయిన ఈ చిత్రాన్ని మానావురం అప్పారావు దర్శకుడు, నిర్మాతలలో ఒకరైన శ్రీ రామ్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు, నిర్మాతలు కొత్త శ్రీ రామ్.

"నిజం దాగదు"

తమిళంలో అతిరథ మహారథులు రూపొందించి విడుదల "అకిముగం" అనే చిత్రం తెలుగులో "నిజందాగదు" అనే పేరుతో దబ్బింగ్ పనులు పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధంగా వున్నది. తమిళనటుడు శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ ద్విపాత్రాభినయం. జి. గామరస్ కాంచనాదేవి, గీతాంజలి, నంబియార్, రామదాసు నాగేష్ ముఖ్యపాత్రలలో వున్నారు. సంభాషణలు: రాజశ్రీ, సంగీతం: సుబ్బయ్యరాయుడు, పాటలు: శ్రీ, మార్పు: ఆరుద్ర, దర్శకత్వం: పి. పుల్లయ్య, నిర్మాత: ఎ. రామకృష్ణ. ఈ చిత్రాన్ని మార్చి రెండవ వారంలో విడుదల చేయడానికి సర్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

"తనెవెనిగ్ ఇన్ పారిస్" లో షర్మిలా టాగోర్

వెండితెర కెక్కిన "అనా కెరినినా"

మోస్ట్ ఫిలిం డ్రామాటిక్ "అన్నా కెరినినా" అనే తలనచిత్ర నిర్మాణాన్ని పూర్తిచేసింది. అది రెండు భాగాలుగా 70 మిల్లీ మీటరు సైజులో రంగులో నిర్మించబడింది. ఆదే శీర్షికతో లియో టాల్‌స్టాయ్ రచించిన నవల ఆధారంగా ఈ చిత్రం రూపొందించబడింది. పెద్ద తరానికి చెందిన ప్రఖ్యాత సోవియెట్ ఫిలిం డైరెక్టర్ అలెగ్జాండర్ డాల్జి ఈ చిత్రాన్ని డైరెక్టు చేశారు. సోవియెట్ యూనియన్‌లో తెరపై కెక్కించబడిన లియో టాల్‌స్టాయ్ నవలలో "అనా కెరినినా" మొదటిది కాదు. అంతకు ముందు "కోసాక్స్" "పునర్జన్మ" అనే టాల్‌స్టాయ్ నవలలు నవలా చిత్రాలుగా రూపొందించబడిన వంగని సోవియెట్ సినీ ప్రేక్షకులకు, విదేశీ సినీ ప్రేక్షకులకు గుర్తుండే వుంటుంది. ఇటీవలనే పెద్ద మొదాన్ని కిచేపూర్తి చేయబడిన "యుద్ధము, శాంతి" అనే చలనచిత్రపు మొదటి భాగాలు సోవియెట్ యూనియన్‌లోను, విదేశాలలోను ఎంతో విజయవంతంగా ప్రదర్శింపబడ్డాయి.

మొదటి రష్యన్ ప్రయత్నం

50 సంవత్సరాలు పైగా "అనా కెరినినా" రష్యన్ చలనచిత్ర నిర్మాతలు, విదేశీ చలనచిత్ర నిర్మాతలు దృష్టి ని ఆకర్షిస్తోంది. ఎ. డాల్జి చిత్రం మొదటి ప్రయత్నం. సినీ చరిత్రకారులు అందనాం వివిధ దేశాలలో "అన్నా కెరినినా" చిత్రం 15 సార్లు నిర్మించబడింది. ప్రసిద్ధ ప్రఖ్యాత నటీమణులైన గ్రెటాగార్బో, వివియన్ లీ, అస్తాల్సన్ ప్రభృతులు "అన్నా" పాత్రను నిర్వహించారు. కాని వారు అత్యధికమైన రష్యన్ కథానాయికలు కాలేకపోయారు. వారు నటించిన చిత్రాలు ప్రజ్ఞావంతులైన అనేకులు గ్రంథంలోగల సైద్ధాంతిక, తాత్విక భావాలలోని గాంభీర్యతను ప్రదర్శించలేకపోయాయి.

ఆ నవల రష్యన్ భాషలో తెరకు ఎక్కుటలేదు. ఎ. డాల్జి నిర్మించిన చిత్రమే మొట్టమొదటి రష్యన్ ప్రయత్నం.

ఈ "అన్నా కెరినా" చిత్రంలో ప్రఖ్యాత సోవియెట్ నిపుణులు, నాటక రంగ నటీనటులు నటించారు.

"బోవియెట్ ప్రజాకళాకారుడు" అనే బిరుదును పొందినవారు. నటనలో అసాధారణ ప్రజ్ఞావంతుడు అయిన నికొలాయ్ గ్రిత్సెంకో, ఉన్నతాధికారి, అన్నా కెరినా భర్త అయిన అలెగ్జాండర్ కరేనిన్ పాత్రను అద్భుతంగా పోషించారు.

కథానాయిక అయిన అన్నా కెరినా పాత్రను తత్యానా సమోయ్‌లోవా నిర్వహించింది. ప్రజ్ఞావంతురాలైన ఈ నటీమణి "కొండ ఎగుడుదిగుడులు" "సంపదలకి ఉత్తరం" "మిత్రులకోసం విమోన్‌గారన్ అన్వేషణ" "అల్వారిగియా" "ప్రత్యేకగా వారి పురోగమనం" అనే చిత్రాలద్వారా సోవియెట్ సినీ ప్రేక్షకులకు, విదేశీ సినీ ప్రేక్షకులకు మనకరిచితురాలే.

లియో టాల్‌స్టాయ్ నవలను యథాతథంగానే తెరపైకెక్కించడానికి నిర్మాతలు ప్రయత్నించారు. టాల్‌స్టాయ్ ఉద్దేశాలను, తాత్విక భావాలను వెలిబుచ్చేవారుగా వున్న కాన్‌స్టాంటిన్ లెవిన్ పాత్ర ప్రధాన పాత్రగానే పరిణమించింది. లెవిన్ పాత్రలో నున్న నాటకీయతను ఏవరించకుండా అన్నా కెరినినా పాత్ర గతులలోని సాంఘిక, తాత్విక నీతిని చూపగలిగాము. డైరెక్టరుకు గట్టి నమ్మకం ఏర్పడింది. లెవిన్ వ్యక్తిగత పాత్రకి, ప్రజల సౌభ్రాతృత్వానికి సమన్వయం సాధించడం కోసం వ్యక్తిత్వయుక్తం చేసాడు. ఈ చిత్రంలో దర్శకుడు అన్నాకు, లెవిన్‌కు మధ్య నున్న ఆధ్యాత్మిక సంబంధాన్ని గురించి, వారి నైతిక పవిత్రతను గురించి నొక్కి చెబుతాడు.

నోవోస్తి వార్తాసంస్థ

"స్వైరిణిరోమ్"లో జయమాల, దేవ్‌కుమార్

చిత్ర సమీక్ష : "భార్య"

బ్రిగ్మా దేశపులు గజపతిరావు కథను బాగా బహిర్వక్తంగా చూపించారు. వేణు అనే యువకుడు కిమాయలు. భార్య శాంతమ్మతో కలిసి అతను మద్రాసులో వున్న తన్మారావు గారి ఇంటికి చేరుకుంటాడు. ధర్మారావుకు శాంత, రాధ అని ఇద్దరు కూతురులు, పెద్దకూతురైన శాంతకు దైవభక్తి ఎక్కువ. రెండవ కూతురు మాటాడి గుణంగలది. ధర్మారావు అన్న దగ్గుపాటి రామయ్య వారికి ఆప్తుడు గిపిస్తాడు

కథనైపుణ్యంతో పోషించారు. ఈ చిత్రంలో కోటిసిరాజు నటనమరొకమెట్టుపైకి వెళ్ళింది. ధర్మారావుగా "పద్మశ్రీ నాగయ్య ప్రశంసనీయంగా నటించి ఆ పాత్రకు రక్తి కట్టించారు. కృష్ణకుమారి శాంత పాత్రలో జీవించినట్లు, వాణి శాంతకు మారి, రమాప్రభి రాజబాబు రమణారెడ్డి పాత్రోచితంగా నటించి, ప్రేక్షకులను ఆకట్టుకుంటారు. సంగీతం, సంభాషణలు రసాలచిత్రం రక్తికట్టడానికి తోడ్పడుతాయి.

ప్రేక్షకులను బాగా ఆకర్షించగల చిత్రం "భార్య". కథనం అభిరుచులతో ఇంతటి చక్కటి చిత్రాన్ని నిర్మించిన శ్రీ ఎం.ఎస్. రెడ్డిని అభినందిస్తూ కొమ్మిది పిక్చర్స్ వారి నుంచి ముందు ముందు మరెన్నో మంచి చిత్రాలు రాగలవని ఆశిస్తున్నాము.

— భరద్వాజ.

"భార్య"లో వాణిశ్రీ

కాంతమ్మ గజపతిరావుగారి పెద్ద కుమారుడు వామికి యిచ్చి వివాహం చేస్తాడు. వాడు, కాంతను "పాలమూరు డామ్"కు పిక్నిక్‌కి వెడతారు. ఆ పిక్నిక్‌కు క్రికెట్ లాయర్ గోవిందరావు కుమార్తె కల్పన మిత్ర బృందంతో వస్తుంది. ఆమెను చూసిన వాడు ముగ్ధుడైపోతాడు. తనకు వివాహం కాలేదని కపటపు మాటలు చెప్పి ఆమెను ఆమె తండ్రిని నమ్మిస్తాడు. ఫలితం మొదలైన దుర్వ్యసనాలకు లోనవుతాడు. సంతానం కలిగినందుకు వాడివిడాకులు ఇవ్వడం అని తెలుసుకొన్న వాడు మోసపు మాటలుచెప్పి ఆమెను నమ్మించి కోర్టు ద్వారా విడాకులు పుచ్చుకొంటాడు. ఈ విషయం తెలుసుకొన్న వాడు తమ్ముడు వేణు తన దౌర్జన్యంతో మరల వదిన: అన్నలను సమైక్యం చేసి తన సుఖాంతాన్ని చేస్తాడు.

పెద్ద కుమారుడు అనుగా నాగభూషణం నటన ప్రేక్షకుల హృదయాలలో చెరగని యిగా నిలుస్తుంది. వేణుగా కోటిసిరాజు చక్కగా, హుషారుగా నటించి ఆ పాత్రకు కళనైపుణ్యంతో పోషించారు. ఈ చిత్రంలో కోటిసిరాజు నటనమరొకమెట్టుపైకి వెళ్ళింది. ధర్మారావుగా "పద్మశ్రీ నాగయ్య ప్రశంసనీయంగా నటించి ఆ పాత్రకు రక్తి కట్టించారు. కృష్ణకుమారి శాంత పాత్రలో జీవించినట్లు, వాణి శాంతకు మారి, రమాప్రభి రాజబాబు రమణారెడ్డి పాత్రోచితంగా నటించి, ప్రేక్షకులను ఆకట్టుకుంటారు. సంగీతం, సంభాషణలు రసాలచిత్రం రక్తికట్టడానికి తోడ్పడుతాయి.

ప్రేక్షకులను బాగా ఆకర్షించగల చిత్రం "భార్య". కథనం అభిరుచులతో ఇంతటి చక్కటి చిత్రాన్ని నిర్మించిన శ్రీ ఎం.ఎస్. రెడ్డిని అభినందిస్తూ కొమ్మిది పిక్చర్స్ వారి నుంచి ముందు ముందు మరెన్నో మంచి చిత్రాలు రాగలవని ఆశిస్తున్నాము.

— భరద్వాజ.

ప్రతిమా ఫిలిమ్స్

ప్రతిమా ఫిలిమ్స్ ఏర్పాటుచేసింది. లాల్ పోదరులు ఒక స్వైరిణిరోమ్ త్వరలో తెరకెక్కించబోతున్నారు. దర్శకుడు ఎస్. డి. లాల్, (మొనగళ్ళకు మొనగాడు, నిండు మనసులు) కథలో కెమెరామన్ ఎస్. ఎస్. లాల్, స్క్రీన్‌ప్లే వడ్డి పూర్తవుతోంది.

లాజీ పిక్చర్స్ వారి "లాయర్ రామకృష్ణ" చిత్రంలో నటిస్తున్న నూతన నటుడు శ్రీ జి. కృష్ణ

"సతీ అరుంధతి"లో కాంతారావు, జమున

"అత్తగారు-కొత్త కోడలు"లో కృష్ణ

విజయవాడలో సినిమాలు

విజయా	రణభేరి
వినోదా	చిక్కుడు దొరకడు
లక్ష్మి	బ్రహ్మచారి
జైహింద్	నిలువుదోపిడి
చలనచిత్రమందిరం	ఉమ చండీ గౌరీ శంకరుల కథ
అలంకార్	పూలరంగడు
రామాటాకీస్	అడవిదొంగ
నటేశ్వర	అనుభవించు రాజా అనుభవించు
మారుతి	పాలమనసులు
శేషమహల్	పత్తర్ కెసనా
సరస్వతి	భార్య
రాజకుమారి	అపాధ్యుడు
శ్రీనివాస్	వీరపూజ
నటరంగ్	సూపర్ 7 కాలేజ్ గర్ల్
లీలామహల్	బ్రదర్ అవ్ ఫ్రాంక్
దుర్గామహల్	కొంటె రాజా కథ

"పాపకోసం"లో సత్యనారాయణ

బుచ్చిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీ ప్రకటన

నెలూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీలో ఈ దిగువ నుదహరించబడిన వేలములు తే 7.3.68 ది మధ్యాహ్నము గం. 3 ల నుంచి పంచాయితీ కార్యాలయం వద్ద బహిరంగముగా వేలము జరుపబడును. వేలములో పాల్గొనదలచినవారు ఆయా ఆయా ఉపములు ఎదురుగా కనుపరచిన దరావత్తులు చెల్లించి వేలములో పాల్గొనవచ్చును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో అడిగి తెలుసికొనవచ్చును.

వరుస నెం.	వివరము	చెల్లించవలసిన దరావత్తు
1.	పంచాయితీ మార్కెట్టులో 1968.69 సంవత్సరమునకు రుసుము వసూలు చేసుకొను హక్కు	రు. 200/-
2.	పంచాయితీ బస్సు స్టాండులో 1968-69 సంవత్సరమునకు రుసుము వసూలు చేసుకొను హక్కు	రు. 100/-

(సం) ఎస్. రాధాకృష్ణారెడ్డి,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

డిజిఎస్ & డి రేట్ కాంట్రాక్టు
ఐఎస్ఐ సర్టిఫికేషన్ మార్కు
ఫైర్ నెక్షనల్ కమిటీ అప్రూవల్

—: ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు :—

ఓరియంటల్ ఏజెన్సీస్
153, రాష్ట్రపతి రోడ్డు, సికిందరాబాద్, ఆం.ప్ర.
ఫోన్ : 72739 గ్రామ్ : "రబ్‌స్టోర్"

AC/64/TI

డైరెక్ట్ ఎంట్రీ ఆర్టిఫిషర్స్ రిక్రూట్‌మెంట్

భారత నౌకాదళంలో క్లాసు IV యాక్టింగ్ అర్టిఫిషర్స్‌గా ఎన్నిక చేయబడిన వారికి భారత ప్రభుత్వంచే గుర్తింపబడిన ఏ సంస్థనుండైనా మెకానికల్, ఎలక్ట్రికల్, ఏరోనాటికల్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ లేదా అందుకు సమానమైనదాంట్లో డిప్లొమా హోల్డర్లగు వారుకుల నుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. నౌకాదళంలోకి తుది పరిగా ఎన్నిక చేయబడడానికి ముందుగా అభ్యర్థులు బొంబాయిలో ఒక ఎంపిక హోజరుకావలసి వుంటుంది. పనుద్రంలో మూడు నెలలతో సహా సంవత్సరంపాటు వారికి నౌకాదళ కేంద్రాలలో శిక్షణ ఇవ్వబడుతుంది.

శిక్షణ కాలంలో జీతం నెలకు రు.132/- శిక్షణను సంతృప్తికరంగా పూర్తిచేసిన అనంతరం వారికి జీతం రు. 150లకు పెంచబడుతుంది. కాలానుగుణంగా, నిర్ణీత పరీక్షలు పాసైన మీదట జీతం రు. 237/- వరకు హెచ్చింపబడుతుంది. ఇంకా అదనంగా వారికి నౌకాదళంలో పనిచేసినందుకు వర్తించే ప్రకారం కరవుభత్యం, మరియు ఇతర అలవెన్సులు ఇవ్వబడతాయి.

వయోపరిమితి :- రిక్రూట్‌మెంటు సమయానికి అభ్యర్థుల వయస్సు 18 మరియు 24 సంవత్సరాల మధ్య వుండాలి.

విద్యా ప్రమాణాలు :- భారత నౌకాదళంలోకి ఏ అభ్యర్థి అయినా చేర్చబడిగా గుర్తింపబడాలంటే అట్టి అభ్యర్థి శారీరకంగాను మానసికంగాను మంచి ఆరోగ్యవంతులై వుండాలి. ప్రమాణంలోని ఏ ప్రాంతంలోనూ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడానికి అవరోధంగా వుండే అనారోగ్యం, అవలక్షణాలు అతనిలో వుండరాదు.

ఇతర వివరాలు :- శిక్షణ పూర్తి అయిన నుంచి ఏడు సంవత్సరాల కాలానికి అభ్యర్థులను ఎన్నికచేయడం జరుగుతుంది. దీనికి తోడుగా బోనస్ సౌకర్యం, వసతి సౌకర్యం, వైద్య సౌకర్యాలు సమకూర్చబడుతుంది. పెన్షను, ప్రయాణపు కన్సెషన్లు కూడా సమకూర్చబడతాయి.

ఎవరికి దరఖాస్తు చేయాలి :- వయస్సు, విద్యార్హతలు అగినట్టుగా వున్న అభ్యర్థులు మధ్యలో వున్న అడ్డు అడ్డు నావి డ్రాఫ్టింగ్ ఆఫీసరకు 1968 మార్చి 10వ తేదీలోగా దరఖాస్తు చేయాలి.

DAVP—683 (773)/67

యువతరానికి ఉత్తమ విద్య అవశ్యకత

అజ్మీరు కాలేజీ 93 వ వార్షికోత్సవ సభలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ ఉద్బోధ

అజ్మీరు, ఫిబ్రవరి 24—

క్రమశిక్షణతోను, విశాల దృక్పథంతోను వ్యవహరించవలసినదిగా విద్యార్థులకు రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ నేడు విజ్ఞప్తి చేశారు.

స్థానిక మయో కాలేజీ 93వ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి పై విధంగా విజ్ఞప్తి చేశారు.

విద్యారంగంపై తమకు గల అనాసక్తి, ఉత్తమమైన స్కూల్సుపై తమకుగల సద్భావాన్ని ఈ సందర్భంగా రాష్ట్రపతి వివరించారు. పబ్లిక్ స్కూల్స్, కాలేజీల గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

ప్రతి బాలికకు, బాలునికి ఉత్తమమైన స్కూల్స్‌ను సమాజం సమకూర్చలేకపోవచ్చునని, అయితే తమ పిల్లలకు ఉత్తమ విద్య కావాలని అభిలషించేవారిని నిరోధించడానికి యత్నించడం తెలివితక్కువతనం కాగలదని రాష్ట్రపతి అన్నారు.

విద్యార్థులకు సమాజంలో తమ బాధ్యతను గురించి బోధించి, సమాజంలోని ప్రజల సమస్యలను వారి ఉద్యోగులుగా చేసేది ఉత్తమ పాఠశాల అని డాక్టర్ జాకీర్ హుస్సేన్ వివరించారు. దేశంలో యువతరానికి ఉత్తమ పదవులు, గౌరవపదవులకి విలువగల వనరులను ఉపయోగించాలని అయన విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుల పెనను, విద్యార్థుల పైనను, బృహత్తరమైన బాధ్యత వున్నదని రాష్ట్రపతి పేర్కొన్నారు. మేయో కాలేజి గొప్పతనాన్ని గురించి వివరిస్తూ, ఆ కాలేజిలో చదివిన విద్యార్థులలో చాలామంది గొప్ప మేధావులు అయ్యారు, అన్నారు.

కాంగ్రెసు సభలకు ప్రభుత్వయంత్రాంగం దుర్వినియోగం

అసెంబ్లీలో శ్రీ నాగిరెడ్డి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24— కాంగ్రెసు బహిరంగ సభల సందర్భంలో ప్రభుత్వ అధికారి దుర్వినియోగం, ప్రభుత్వ శాఖల దర్శన ఖర్చు చేసిన విషయం నిన్న అసెంబ్లీలో మరొకసారి ప్రస్తావనకు వచ్చింది.

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి అడ్జర్నమెంటు ప్రసంగిస్తూ, కాంగ్రెసు సభల సందర్భంలో జనసంబంధ శాఖ లాల్‌బహదూర్ నగరిలో కార్యాలయం నిర్మాణం చేసుకుని, వలలో పాల్గొన్నవారికి ఉపకరించే సమాచారం ప్రచురించినందుకు శీఘ్ర అదికేషణ తెలిపారు.

"ఇది జనసంబంధ శాఖ లేక కాంగ్రెసు సంబంధశాఖా?" అని ఆయన ప్రశ్నించారు. "పశ్చిమ ప్రాంతంలో వ్యవసాయ, నాటక విషయాలు, కాంగ్రెసు వాయిదా బహిరంగ విషయాలు తెలిపే అగత్యం ఈ శాఖకు ఎందుకు వచ్చింది?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

ప్రతిపక్షం బహిరంగ సభలలో ప్రజల సౌకర్యానికి అక్కడికి రోడ్డు వేయడానికి అన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టింది. ఎందుకు ఖర్చు చేసింది ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేయాలని ఆయన కోరారు.

ఇటీవల జిల్లా పేపలపల్లి గ్రామంలో జరిగిన దొమ్మి సందర్భంలో పరిస్థితి పదారణ జరిపే బదులు, పోలీసు అధికారులు అనేకమంది దిబదిలీ అయ్యారని దాని వెనుక ఒక మంత్రి వున్నారని తాము భావిస్తున్నామని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

విద్యామంత్రికి స్పీకర్ సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 24— అసెంబ్లీలో సభ్యులు ప్రశ్నలు అడగేప్పుడు జాగ్రత్తగా కాకుండా వుండి, వాటిని సావధానంగా వినాలని ప్రభుత్వంగా సమాధానాలు చెప్పవలసిన విద్యామంత్రి శ్రీ టి. సంజీవయ్యకు స్పీకర్ శ్రీ బి. ఎ. సుబ్బారెడ్డి సలహా ఇచ్చారు.

కాటేపల్లిని పేయింటు గ్రేబియర్స్ ఫ్యాక్టరీ వ్యవహారాలపై అనుబంధ ప్రశ్నలు వేయగా, మంత్రి వాటిలో కొన్నిటికి ఉద్రిక్తస్వరంతో జవాబులిచ్చినప్పుడు స్పీకర్ ఈ హితవు చెప్పారు.

శ్రీ జి. గోపాల్ రెడ్డి దృష్టికి అసెంబ్లీ సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 24— మాజీ సభ్యుడు శ్రీ జి. గోపాల్ రెడ్డి దృష్టికి సంతాపాన్ని వెల్లడిస్తూ శాసనసభ నిన్న తీర్మానించింది.

శ్రీ గోపాల్ రెడ్డి జోహార్లర్పిస్తూ వివిధ పక్షాల సభ్యులు ప్రసంగించిన తర్వాత, ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని లేచి నిల్చుని గౌరవంగా ఆమోదించింది.

కాంగ్రెసు సభ్యుడు 1957-62 కాలంలో జనగామ నుంచి పోటీకి ఎన్నికైన సభ్యుడు.

20 ఏళ్లుగా పరిశోధన జరుగుతున్న ధాన్యం దుర్వినియోగం కేసు

శాసన మండలిలో మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24— ధాన్యం దుర్వినియోగానికి సంబంధించిన ఒక కేసు విచారణ సుమారు 20 సంవత్సరాలు పట్టడం అపరిమితంగా వున్న విషయం నిన్న రాష్ట్ర శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో బయటకు వచ్చింది.

మహబూబ్ నగర్ జిల్లా పాల్కుర్తి లోని అపారం ధాన్యాల గిడ్డంగి కాంట్రాక్టరు 7707 కిలోల మేరకు ధాన్యం దుర్వినియోగం చేసిన కేసు విషయమై విచారణ ఇంకా జరుగుతున్నదని సహకారమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి వివరించారు.

ఈ విచారణను సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. రామచంద్రారెడ్డికి మంత్రి తెలియజేశారు.

